సాక్షి
అన్నమయ్య జిల్లా

సోమవారం । 11 । సెప్టెంబర్ । 2023



పేదింటి కుర్రోడు.. ఆటల్లో ధీరుడు

అతడు నిరుపేద కుటుంబంలో పుట్టాడు. యోగాలో అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించాడు. -IIలో



ప్రజలకు అండగా ఉంటాం

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని అన్నమయ్య జిల్లా, రాయచోటి ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు తెలిపారు. -IVలో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.120	రూ.160
రెండోరకం	రూ.70	రూ.116



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 395 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	330	440
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 577.960 కిలోలు

ఉత్కంఠకు తెర!

- స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు రిమాండ్
- అవినీతిపై న్యాయం గెలిచిదంటూ నిపుణుల వెల్లడి

సాక్షి రాయచోటి : స్కిల్ స్కామ్ కేసులో ఎట్టకేలకు న్యాయం గెలిచింది. ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు శత విధాలా న్యాయవాదుల ద్వారా ప్రయత్నాలు సాగించినా చివరకు రిమాండుకు ఆదేశించడంతో రోజంతా ఉన్న ఉత్కంఠకు తెర పడింది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెగని వాదనలు, కొనసాగినా చివరకు చంద్రబాబు జైలుకు వెళ్లక తప్పలేదు.ఒకవైపు టీడీపీ అధినేతకు మద్దతుగా అధిష్టానం ధర్నాలు, దీక్షలు చేస్తూ నిరసనలు తెలియజేయాలని అధిష్టానం ఆదేశించినా రోడ్లపై తమ్ముళ్ల జాడ కనిపించలేదు. స్కిల్‌స్కామ్ కేసులో తీర్పు అనుకూలంగా వచ్చినా, ప్రతికూలంగా వచ్చినా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల చర్యలు బేషుగ్గా ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పైగా తెలుగు తమ్ముళ్లు కూడా రోడ్డుపై ఎక్కడా కనిపించలేదు. ఆదివారం సాయంత్రం రాజంపేటలో మాత్రం కొంతమంది టీడీపీకి మద్దతుగా కొవ్వొత్తులో శాంతి ర్యాలీ నిర్వహించారు. దానికి స్పందన లేకపోవడంతో తమ్ముళ్లు మమ అనిపించారు. పోలీసులు నిరసన ర్యాలీలకు, విజయోత్సవాలకు అనుమతులు ఇవ్వలేదు. ప్రజలకుఎక్కడా ఇబ్బందులు లేకుండా పత్యేక చర్యలు చేపట్టారు.



స్కిల్‌స్కామ్ కేసులో చంద్రబాబుకు 14 రోజుల రిమాండు విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడంపై వైఎస్సార్‌సీపీ శ్రేణులతోపాటు వివిధ వర్గాల ప్రజలు న్యాయం గెలిచిందని పేర్కొంటున్నారు.అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటివారికైనా చివరకు శిక్ష అనుభవించక తప్పదని జిల్లా వాసులు పేర్కొంటున్నారు.

చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి: ప్రతిఒక్కరూ చట్టాలను గౌరవించాలని అన్నమయ్య జిల్లా వైఎస్ ఆర్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబుపై కోర్టు ఇచ్చిన తీర్పుపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదివారం స్పందించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో హుందాగా ఉండడంతోపాటు వ్యవహరించే తీరు ఇతరులకు ఆదర్శ వంతంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం సమంజసం కాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సీఎంపై కేసు నమోదైంది గానీ, రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించలేదన్నారు. ఢిల్లీ నుంచి కోట్ల రూపాయల ఫీజులు ఇచ్చి ప్రత్యేక విమానాల్లో లాయర్లు వచ్చారన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను పలు సందర్భాలలో వారు కించపరిచే విధంగా మాట్లాడి క్షోభకు గురిచేసినా, ఒంటరిగా పోరాడారన్నారు. రాజకీయ కోణంలో కాకుండా చేసిన తప్పుకు పశ్చాత్తాపపడి కాజేసిన ప్రజా ధనాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పాలని శ్రీకాంత్‌రెడ్డి హితవు పలికారు.



పేదింటి కుర్రోడు.. ఆటల్లో ధీరుడు

అతడు నిరుపేద కుటుంబంలో పుట్టాడు. కుటుంబ పోషణకు తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూస్తూ పెరిగాడు. ఉన్నత స్థాయికి చేరుకోవాలని లక్ష్యాన్ని పెట్టుకున్నాడు. అందుకు ఆటలను ఎంచుకున్నాడు. యోగాలో సాధన చేసి రాటుదేలాడు. పోటీల్లో సత్తా చాటాడు. అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించాడు. కన్నవారి కళ్లలో ఆనందం నింపాడు.

- అంతర్జాతీయ యోగా పోటీల్లో ప్రతిభ
- బంగారు పతకం సాధించిన శివానాయక్



బ్యాంకాక్ ప్రతినిధుల నుంచి బంగారు పతకాన్ని అందుకుంటున్న శివానాయక్

కడప ఎడ్యుకేషన్ : కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బీఏ మూడో సంవత్సరం చదువుతున్న శివానాయక్ అంతర్జాతీయ యోగా పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు. ఆదివారం బ్యాంకాక్ (థాయిలాండ్)లో అంతర్జాతీయ యోగాలో 19–20 ఏళ్ల విభాగంలో నిర్వహించిన పోటీల్లో అతను పాల్గొని తమ ప్రతిభను చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకుని కడప కీర్తిని చాటాడు. శివానాయక్‌ది గుంటూరు జిల్లా మాచవరం మండల పరిధిలోని పిన్నెల్లి తండా. వీరి తల్లిదండ్రులైన నాగరాజునాయక్, ఆదిలక్ష్మిబాయి దంపతులు నిరక్షరాస్యులతో పాటు దినసరి కూలీలు. వీరి కష్టాన్ని కళ్లారా చూసిన శివానాయక్ చిన్నతనం నుంచే శ్రద్ధతో చదువుతూ వచ్చాడు. 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే యోగాపై ఉన్న ఆసక్తితో దూరదర్శన్‌లో వస్తున్న యోగా పోటీలు చూసి ఆ దిశగా సాధన చేశాడు. దీంతో ఎన్నో యోగా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటడంతోపాటు గిన్నీస్ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో కడప యోగివేమన యూనివర్సిటీ యోగా పోటీలలో రెండు సార్లు ప్రథమస్థానం సాధించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ఇప్పుడు యూనివర్సల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ వారు బ్యాంకాక్(థాయిలాండ్)లో నిర్వహించిన ఏషియా పసఫిక్ యోగా ఫెడరేషన్ చాంపియన్‌షిప్ 2023 పోటీలకు అర్హత సాధించాడు. దీంతో ఈ పోటీలకు అతనికి విమాన ప్రయాణం చార్జీలు, అక్కడి ఖర్చులకు ఉడతా భక్తి సాయంగా కళాశాల అధ్యాపకులు 10 వేలు అందించి ఆల్‌ది బెస్ట్ చెప్పి పంపారు. ఈ అంతర్జాతీయ యోగా పోటీల్లో శివానాయక్ ప్రతిభను చాటి బంగారు పతకాన్ని సాధించాడు. ఇందుకు కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

టీడీపీ ఆందోళన కార్యక్రమాలకు బీజేపీ దూరం

అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి

మదనపల్లె : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాం లో అరెస్ట్ అయిన సందర్భంగా సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమాలకు బీజేపీ మద్దతు తెలిపిందని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలు అవాస్తవమని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో చంద్రబాబు అరెస్ట్ పై టీడీపీ నాయకులు నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు పాల్గొనాలని తమ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చినట్లుగా కుట్రపూరిత ప్రకటనలను వ్యాపింప చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును బీజేపీ ఖండించడం కానీ, సమర్థించడం కానీ చేయడం లేదన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులే. చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. సోమవారం జరిగే ఆందోళన కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు పాల్గొనవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

మిషన్ ఇంద్రధనుస్సును విజయవంతం చేద్దాం



డీఎంహెచ్‌ఓ కొండయ్య

రాయచోటి అర్బన్ : శిశువులు, గర్భవతుల్లో వందశాతం వ్యాధి నిరోధకతను పెంచే సరికొత్త మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మిషన్ ఇంద్రధనుస్సుపై ఆరోగ్య సిబ్బందికి, వైద్యులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 5 సంవత్సరా లలోపు ప్రతిబిడ్డకు, ప్రతి గర్భవతికి ఇప్పటి వరకు అందని అన్ని వ్యాధినిరోధక టీకాలను అంటేటట్లు చేయడమే మిషన్ ఇంద్రధనుస్సు ప్రధాన ఉద్దేశమన్నారు. అంతిమంగా మీసిల్స్, రూబెల్లా వ్యాధులను 2023 అంతానికి తరిమి వేయడమే అన్నారు. కార్యక్రమంలో సూక్ష్మప్రణాళిక వారిగా ఇంటింటికి తిరిగి జిల్లాలోని 501 సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బందిచే లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన బిడ్డలు, గర్భిణీ స్త్రీలకు సెప్టెంబరు 11 నుంచి 16వ తేది వరకు రెండవ విడతగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రౌండ్‌కు 6 రోజుల పాటు నిర్దేశించిన గ్రామాల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లు అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, వైఎస్ఆర్ గ్రామ ఆరోగ్యకేంద్రాలు, సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు పంపడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వేలో 2 ఏళ్లలోపు వ్యాక్సిన్ వేసుకోవలసిన వారు 1940 మంది, 5 ఏళ్లలోపు పిల్లలు 1058 మంది, గర్భవతులు 771 మందిని గుర్తించడం జరిగిందన్నారు. హెడ్‌కౌంట్ సర్వేలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు టీకాలు పూర్తిగా అందాయా? లేదా? గర్భవతులకు టీడీ టీకాలు వేశారా? లేదా సర్వేలో ఇంటింటికి వెళ్లి విచారించడం జరిగిందన్నారు. పిల్లల్లో లెఫ్ట్‌ఔట్, డ్రాపౌట్స్‌ను గుర్తించామన్నారు. వైద్య ఆరోగ్య, మహిళా శిశుసంక్షేమ, విద్యా, పంచాయతీరాజ్, అర్బన్ డెవలప్‌మెంట్ తదితర శాఖల సమన్వయంతో రెండవ విడత నిర్వహిస్తున్న మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో అందరూ పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన కోరారు.



భార్య చేతిలో భర్త హతం



ఆంజనేయులనాయుడు మృతదేహం

రాయచోటిటౌన్ : భార్య చేతిలో భర్త ఆంజనేయుల నాయుడు (35) హతమయ్యాడు. అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంజనేయుల నాయుడు వీరబల్లి మండల కేంద్రంలో వీఆర్వోగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన రాయచోటి పట్టణంలోని ప్రకాష్ నగర్ పాపిరెడ్డి కోళ్ల ఫారం సమీపంలో నివాసముంటున్నారు. అయితే ఆయన ఆదివారం తెల్లవారుజామున అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. పోలీసులు వెళ్లి విచారణ చేయగా.. ఆయన భార్య నందిని తన భర్త ప్రమాదవశాత్తు బాత్ రూంలో పడి చనిపోయాడని చెప్పింది. అయితే అనుమానం రావడంతో లోతుగా విచారణ చేపట్టారు. రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఆమె ప్రియుడు చిన్నప్పరెడ్డితో కలసి దిండు ముఖంపై వేసి గట్టిగా అదిమేసి ఊపిరి ఆడనీకుండా చేయడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. నిందితులు ఇద్దరు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. త్వరలో వారిని పట్టుకొని మరింత లోతుగా విచారణ చేసి, కేసు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, PG, MCA, BCA, MBA, M.Tech, B.Tech పాసయ్యే చాన్స్ కలదు. నగేష్ అకాడమి, కడప. 7569470023 [G-7649]

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1927]

శ్రీ శ్రీనివాస I.T.I ప్రొద్దుటూరు

■ 2023-24 సం॥నకు ఎలక్ట్రీషియన్ (80 సీట్లు), డ్రాఫ్ట్‌మేన్ సివిల్ (48 సీట్లు), ట్రేడుల యందు అడ్మిషన్లు జరుగుచున్నవి.చివరి తేది:19-09-2023 వెంటనే చేరుటకు సంప్ర: 9490633112. [C-777241]

SERVICEEAL

వధువు కావలెను

■ దూదెకుల (చెవి పోగు) B.Tech ఎత్తు 5'9' వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9966985874. [C-777034]

WANTED

■ Exide Battery Shop నందు పనిచేయుటకు టెక్నీషియన్స్, ఎలక్ట్రీషియన్స్, మెకానిక్స్ కావలెను. సంప్ర: BATTERY ZONE TVS షోరూం ఎదురుగా, ప్రొద్దుటూరు. సంప్ర: 9492804811, 8523037415. [C-777201]

■ WANTED Pre- Primary And Primary Teachers For E.V.S., Computers Helping Teachers For Kamalapur AM School, Con:9966826698. [C.777247]

■ ఆర్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇంగ్లీష్ బోధించుటకు టీచర్ కావలెను. అర్హత: MA ఇంగ్లీష్ B.Ed., ఫోన్: 8331951098. [C-1220247]

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్+భోజనం. HYD Ph: 8919613984 [H-589]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీతం 18K, హైదరాబాద్ ఫోన్:9640258899, విజయవాడ:9640648899 [HA-590]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221614]

■ SSC/INTER/ డిగ్రీ, ITI, డిప్లొమా(P/F) అయ్యి ఖాళీగా ఉన్న 39(స్త్రీ/పు) మా సంస్థలో పని చేయుటకు కావలెను. జీ:14వేలు+DA 6 వేలు+ఫ్రీ రూం, నో ఫీజు. చెన్నూరు బస్టాండ్ దగ్గర, కడప.సెల్:95024 00350 [L-780975]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409




HAPPY
BIRTHDAY
Happy Birthday
Happy
BIRTHDAY
Sri P.V. MITHUN REDDY Garu
Loksabha YSRCP Floor Leader & Loksabha Panel Speaker
MP, Rajampet.
నిత్యం ప్రజలతో మమేకమవుతూ... ప్రజల సేవకే తొలి ప్రాధాన్యమిస్తూ...
ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ... ప్రజల భవితకు భావి నిర్దేశకుడిగా అడుగులు వేస్తున్న...
శ్రీ పి.వి. మిథున్ రెడ్డి గారికి మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
ఆకేపాటి విక్రమ్ రెడ్డి
ఎంప్రడా
మైన్స్ అండ్ మినరల్స్
రాజంపేట, రైల్వే కోడూరు, అన్నమయ్య జిల్లా.

నేడు 'స్పందన'

రాయచోటి: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు (సోమవారం) స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంతోపాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

KADAPA URBAN DEVELOPMENT AUTHORITY ADVERTISEMENT

we required Expression of intrust as follows: -
1. Website Design for KUDA
2. Regular Updates on MIG Layout and other day by day activities of KUDA.
3. Design for KUDA Emblem/ Logo.

Hence, those are entrusted the Web Designers/Computer Application Designers please sent 3 quotations to this office on are before 13-09-2023 (Five days) if you want any clarification to contact cell no.7702976948.

Sd/- **Vice Chairman, Kadapa Urban Development Authority.**

ఎస్పీ గంగాధరరావుకు ఘనంగా వీడ్కోలు



ప్రత్యేక వాహనంలో ఎస్పీ గంగాధరరావుకు వీడ్కోలు పలుకుతున్న జిల్లా పోలీసులు

రాయచోటి: అన్నమయ్య జిల్లా ఎస్పీగా పనిచేసి బదిలీపై వెళుతున్న గంగాధరరావుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికింది. ఆదివారం రాయచోటి పోలీస్ గ్రౌండ్‌లో పోలీసులు హోంగార్డులు ఎస్పీకి వీడ్కోలు పలుకుతూ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్, రాయచోటి డీఎస్పీ యస్.మహబూబ్‌బాషా, సీఐ సుధాకర్‌రెడ్డి, ఆర్ఐలు ఎం.పెద్దయ్య, ఎస్.జావీద్, ఎస్.మహబూబ్‌వలీ, ఏఏఓ కృష్ణుడు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం

- గత అనుభవాలు జిల్లా ప్రశాంతతకు సహకరిస్తాయి
- అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు



జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బొడ్డేపల్లి కృష్ణారావు

రాయచోటి: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సేవలో జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని అన్నమయ్య జిల్లా, రాయచోటి ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ఎస్పీ కృష్ణారావుకు పోలీసు అధికారుల ఘనస్వాగతం పలికి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర డీజీపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై స్పందిస్తూ సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. పులివెందుల ఆర్‌సీఎల్ ఎస్పీగా పనిచేశానని, ఈ ప్రాంతంపై అనుభవం ఉందన్నారు. గత అనుభవం కూడా జిల్లా ప్రశాంతతకు ఉపకరిస్తుందని తెలిపారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఇల్లీగల్ యాక్టివిటీస్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అంతకు ముందు జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ విబి రాజ్ కమల్, డీఎస్పీలు, డీపీఓ, ఏఏఓ, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



పెన్నా నదిలో పడి వ్యక్తి మృతి

చెన్నూరు: మండలంలోని కొక్కరాయపల్లి గ్రామానికి చెందిన గౌతకట్ల వెంకటయ్య (65) పెన్నానదిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కొక్కరాయపల్లి గ్రామానికి చెందిన గౌతు గట్ల వెంకటయ్య అనే వ్యక్తి గొర్రెల కాపరిగా ఉంటూ జీవనం సాగించేవాడు. ఈయన పుష్పగిరి వద్దగల గొర్రెల మంద వద్దకు శనివారం సాయంత్రం కొక్కరాయపల్లె నుంచి పుష్పగిరి వద్దకు పెన్నా నది మీదుగా వెళ్లారు. అయితే పెన్నా నది గుంతలలో పడి పోయి ఆదివారం ఉదయం చెన్నూరు బ్రిడ్జి వద్ద మృత దేహం లభించింది.





